క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ చైర్‌పర్సన్



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన స్రవంతి, లక్ష్మయ్య

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేతలకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి తదితరులున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



యాచారం: నాగార్జున సాగర్–హైదరాబాద్ రహదారిపై మండల కేంద్రంలో ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎంపీడీఓ కార్యాలయ సమీపంలోని రోడ్డు పక్కన ఉదయం 7 గంటల ప్రాంతంలో ఓ మృతదేహం ఉన్నట్లు కొందరు పోలీసులకు సమాచారం అందించారు. ఘట నా స్థలానికి పోలీసులు వెళ్లి చూడగా.. సూమారు 50ఏళ్ల వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. బ్లూ కలర్ షర్ట్, గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహన్ని ఇబ్రహీంపట్నం ఆస్పత్రి మార్చురికి తరలించారు. వివరాలు తెలిస్తే యాచారం పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ సైదయ్య కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఇబ్రహీంపట్నం: మంగల్‌పల్లి పరిధిలోని గన్నీ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జగత్ లాల్, ఉపాధ్యక్షుడిగా బాబురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జగదీశ్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ వీరబాబు, కోశాధికారిగా సంతోశ్, నానాజీ, సలహాదారులుగా శ్రీశైలంను ఎన్నుకున్నట్లు తెలిపారు.

జెడ్పీటీసీ చేయూత

తలకొండపల్లి: పేదల ఇళ్ల నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూత నందిస్తున్నారు. మండలంలోని మెదక్‌పల్లికి చెందిన రాజు ఇంటి నిర్మాణానికి ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం సిమెంట్, స్టీల్, కాంక్రీట్, ఇటుక, తదితర సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేశ్, పాండు, రాజు, రజనీకాంత్, నవీన్, మహేశ్‌గౌడ్, సురేశ్ తదితరులున్నారు.

ఆర్థిక సహాయం

తలకొండపల్లి: జంగారెడ్డిపల్లికు చెందిన కృష్ణయ్య (59) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, ఎంపీపీ నిర్మల మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం జెడ్పీటీసీ రూ.3,000, ఎంపీపీ రూ.2,000, మొత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, యాదయ్య, రఘురాములు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

కడ్తాల్: మండల కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడ్తాల్ గ్రామ ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి, కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్ నాయకులు మహేశ్, రవీందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, యాదగిరి, కుమార్, సాయిలాల్, వెంకటేశ్, రాందాస్, మాల్య తదితరులు ఉన్నారు.

జనాభా ప్రాతిపదికన ప్రాధాన్యత

మంచాల: మంచాల మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించామన్నారు. రాష్ట్రంలో 7 శాతం లేని అగ్రకులాల వారికి అధిక సీట్లు ఇవ్వడం దారుణమన్నారు. 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అశోక్, భాస్కర్, ఆనంద్, రంజిత్, వినోద్, శివ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

- దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ
- జాతీయ సమైక్యతా దినోత్సవంలో మంత్రి సబితారెడ్డి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి సబితారెడ్డి

తుర్కయంజాల్: నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో సీఎం కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి సబితారెడ్డి అన్నారు. కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛ వైపు పరివర్తన చెందడానికి యావత్ తెలంగాణ సమాజం చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదన్నారు. మహనీయుల అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి, కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు మనోహర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం నాగన్‌పల్లి గ్రామానికి చెందిన 50 మంది, మంచాల మండలం లింగంపల్లికి చెందిన 30 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.

మంచాల: మండల పరిధిలోని లింగంపల్లికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, లింగంపల్లి బీఆర్‌ఎస్ నాయకులు ప్రభాకర్, పరమేశ్, శ్రీరాములు, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం: జాతీయ సమైక్యతాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇబ్రహీంపట్నం చెరువు కట్ట వద్ద ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంటకరమణారెడ్డి, ఎంపీపీ కృపేశ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

77వ రోజుకు చేరిన దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షలు ఆదివారానికి 77వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు రేణురెడ్డి మాట్లాడుతూ గట్టుఇప్పలపల్లి ఆర్థికంగా ముందంజలో ఉందని, మండలముగా ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండలముగా ఏర్పాటు చేసి ప్రజల కోరిక తీర్చాలన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్

పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పుతున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

కడ్తాల్: కాంగ్రెస్ పేదలకు అండగా ఉంటుందని పీసీ సీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. ఆదివా రం మైసిగండి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు వినోద్‌నాయక్, రామునాయక్, సాయినాయ క్, సాయికుమార్‌నాయక్‌తో పాటు పలువురు శ్రీని వాస్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల హామీలను విస్మరించారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిక్లరేషన్లను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్, ఉపాధ్యక్షుడు జవహర్‌లాల్, నాయకులు స్టాలిన్ కిషన్, రాము, రమేశ్, తులసీరాం, హీరా, శివ, విజయ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

అంతటా విమోచన దినోత్సవం



తుర్కయంజాల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ

సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత్‌లో విలీనం చేశారు. అప్పటి నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో పలుచోట్ల జాతీయ జెండాలు ఎగురవేశారు. రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం విచారకరమని పార్టీల నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధులను ఘనంగా సన్మానించారు.



ఆమనగల్లు: జాతీయ జెండా ఎగురవేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి



దేవుని పడకల్‌లో విముక్తి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



అబ్దుల్లాపూర్‌మెట్: విమోచనా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నేతలు

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం



వసతిగృహంలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న విమల బేబీ తదితరులు

మంచాల: కలుషిత ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైన విద్యార్థుల విషయంలో బాధ్యులపై చట్టపరమైన తీసుకుంటామని బీసీ సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విమల బేబీ అన్నారు. ఆదివారం స్థానిక బీసీ బాలికల వసతిగృహాన్ని ఆమె సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అస్వస్థతకు గురైన విద్యార్థులు కోలుకుంటున్నారన్నారు. అస్వస్థతకు కారణాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీసీ సోషల్ వెల్ఫేర్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహం సందర్శించిన ఎంపీపీ

బాలికల వసతి గృహాన్ని ఎంపీపీ నర్మద సందర్శించారు. విద్యార్థుల అస్వస్థతకు కారణాలను తెలుసుకున్నారు. ఆమె వెంట ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, సర్పంచ్ జగన్‌రెడ్డి, కిషన్‌రెడ్డి ఉన్నారు.

గాంధీకి తరలింపు

వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు విద్యార్థినులలో ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి తిరిగి ఆదివారం గాంధీకి తీసుకెళ్లారు. గాంధీకి తరలించిన వారిలో ఎం.పూజ (7వ తరగతి), ఆర్. త్రిష (పదో తరగతి) ఉన్నారు. వసతిగృహంలో వైద్య శిబిరం కొనసాగుతోంది.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

ఆమనగల్లు: మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ శ్యాంసుందర్ అన్నారు. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా ఆదివారం పట్టణంలోని సురసముద్రం చెరువు వద్ద ప్రజా ప్రతినిదులు, కళాశాల విద్యార్థులు చెత్త తొలగించారు. పట్టణంలోని పలు కాలనీలలో రోడ్లను శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రాములు, లక్ష్మణ్, చెన్నకేశవులు, శ్రీకాంత్‌సింగ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో 'స్వచ్ఛతా లీగ్'

తుర్కయంజాల్: నీటి వనరులను పరిరక్షించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ అన్నారు. చెరువుల్లో చెత్త, చెదారం, వ్యర్థాలు చేరకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. స్వచ్ఛతా లీగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ సీ.హెచ్. శ్రీకాంత్‌తో కలిసి ఆమె మాసబ్ చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ చెరువులపై ఆధారపడి ఎన్నో ప్రాణులు జీవిస్తాయని, వాటి మనుగడకు చెరువులు ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగమ్మ, విజయానందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ దర్శన్, సీనియర్ నాయకులు ధన్‌రాజ్ గౌడ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

యాచారం: తమ ఉద్యోగాలను రె గ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మె ఆదివారం ఏడో రోజుకు చేరింది. వారం రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో స్థానిక అంబేడ్కర్ చౌరాస్తా వద్ద రాస్తారోకో చేపట్టారు. వీరికి సీఐటీయూ మండల కన్వీనర్ చందునాయక్ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, యాదమ్మ, అండాలు, విజయలక్ష్మి, పద్మ, రమణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో

మంచాల: సమస్యల పరిష్కారానికి సమ్మె చేపట్టిన అంగన్వాడీలు ఆదివారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ మండల కన్వీనర్ కృష్ణ, అంగన్ వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మహాశ్రేష్టం మట్టి గణపతి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



భక్తులకు మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న వెంకటేశ్‌గుప్తా, దశరథ్‌నాయక్

కడ్తాల్: మట్టి గణపతే మహాశ్రేష్ఠమని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. పర్యావరణ రహితమైన మట్టి వినాయకులను పూజించాలని కోరారు. వినాయక చవితి పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలో గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ గుప్తా భక్తులకు ఉచితంగా మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దశరథ్ ముఖ్య అతిథిగా హాజరై.. భక్తులకు వినాయకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్లుగా పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మట్టి గణపతులను వెంకటేశ్ ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు అధ్యక్షుడు వీరయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రామగుప్తా, మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరేందర్‌గుప్తా ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ఆమనగల్లు: విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న జైపాల్‌యాదవ్

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం, భజన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో

తలకొండపల్లి: మండలంలోని వెల్జాల్లో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్ హాజరై.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రవి, విష్ణుమూర్తి, శ్రీనివాసు, స్వామి, సంపత్, రామస్వామి, మురళి, రమేశ్ పాల్గొన్నారు.

విజయభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



తలకొండపల్లి: తుక్కుగూడ బహిరంగ సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీగా చెప్పుకొనే హస్తం పార్టీ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాన్ని హస్తగతం చేసుకోవాలనే కృత నిశ్చయంతో ఉంది. ఎన్నికలు సమీస్తున్న తరుణంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ఆదివారం విజయభేరి మోగించింది. ఈ సభ ద్వారా ఎన్నికల కథనరంగంలోకి దిగాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ నేతలు సభను విజయవంతం చేసేందుకు భారీగా కార్యకర్తలను ప్రజలను తరలించారు.



ఖానాపూర్: విజయభేరి సభకు వెళ్తుతున్న కాంగ్రెస్ శ్రేణులు



కడ్తాల్ నుంచి తరలుతున్న కాంగ్రెస్ నాయకులు



పెద్దఅంబర్‌పేట: విజయభేరికి తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

పోరాటంతోనే తెలంగాణ విలీనం

కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ



ఆమనగల్లు: మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

ఆమనగల్లు: తెలంగాణలో కమ్యూనిస్టులు చేసిన పోరాటంతోనే నిజాం సర్కార్ తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసిందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల ముగింపు సభను ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఎర్రజెండా నీడలో దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ లాంటి నాయకుల ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించారని చెప్పారు. గ్రామాల నుంచి భూస్వాములను తరిమికొట్టి తెలంగాణ వ్యాప్తంగా 10 లక్షల ఎకరాలను రైతులకు పంపిణీ చేశారని గుర్తుచేశారు.

పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులకే దక్కుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర నాయకుడు జంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం 1946 నుంచి 1951 వరకు నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టులు అమరులైనట్లు తెలిపారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జగదీశ్, జంగయ్య, ఎల్లేశ్, నర్సింహ్మా, గణేశ్, బుగ్గరాములు, జగన్, లింగస్వామి, పురుషోత్తం, శంకర్ పాల్గొన్నారు.